సాక్షి
బాపట్ల
ఆదివారం । 19 । మార్చి । 2023



నేతి వెంకన్నకు పూజలు

రాజుపాలెం: దేవరంపాడు కొండపై మత్స్య రూపంలో వెలసిన నేతి వెంకన్నస్వామిని మంత్రులు ఆర్కే రోజా, అంబటి రాంబాబు దర్శించుకుని, పూజలు నిర్వహించారు.



పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 43.4994 టీఎంసీలు ఉండగా ఎగువ నుంచి 13736 క్యూసెక్కులు చేరుతుంది. దిగువకు 200 క్యూసెక్కులు వదులుతున్నారు.

నేడు సూర్యోపాసన సేవ



ఇంద్రకీలాద్రి: లోక సంరక్షణార్థం, సర్వ మానవాళి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ఇంద్రకీలాద్రిపై ఆదివారం సూర్యోపాసన సేవ జరుగుతుంది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై ఈ సేవ జరుగుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్‌లో టికెట్లు పొందొచ్చు.

న్యూస్‌రీల్

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు

నరసరావుపేట ఈస్ట్: విద్యాహక్కు చట్టం ప్రకారం 2023–24 విద్యా సంవత్సరానికి గాను పేద వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం ప్రైవేటు స్కూళ్లలో ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం ఈ నెల 22 నుంచి ఏప్రిల్ 11 వరకు విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఐబీ, ఐసీఎస్ఈ, సీబీఎస్ఈ, స్టేట్ సిలబస్ అమలు చేస్తున్న స్కూళ్లు ఈ నెల 19లోగా తమ రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు 22వ తేదీ నుంచి రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 13 నుంచి 17 వరకు అర్హులను ఎంపిక చేసి, ఏప్రిల్ 18న మొదటి రౌండ్ ఎంపిక జాబితాను విడుదల చేస్తారని తెలిపారు. ఆయా స్కూళ్లు ఏప్రిల్ 19 నుంచి 25 వరకు వీరికి ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 29న రెండో విడత ఎంపిక జాబితాను విడుదల చేస్తారని, వీరికి మే 1 నుంచి 5 వరకు ప్రవేశాలు కల్పిస్తారని వివరించారు.

ఇంటర్ సెకండియర్ పరీక్షలకు 41,191 మంది హాజరు

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన ద్వితీయ సంవత్సర పార్ట్–1 ఇంగ్లిష్ పేపర్–2 పరీక్షలకు ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా 134 కేంద్రాల పరిధిలో 41,191 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలకు దరఖాస్తు చేసిన 42,101 మంది విద్యార్థుల్లో 910 మంది గైర్హాజరయ్యారు. ఎటువంటి మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని ఆర్ఐఓ జి. సునీత తెలిపారు. మూడు జిల్లాల పరిధిలోని వివిధ పరీక్ష కేంద్రాల్లో అధికారులతో పాటు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

వివాహ సంబంధిత 72 కేసులు పరిష్కారం



గుంటూరు లీగల్: జాతీయ న్యాయసేవాధికార సంస్థ, ఏపీ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా వివాహ సంబంధిత కేసులకు సంబంధించి ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న, రాజీ పడదగ్గ కేసులను పరిష్కరించారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో 22 భరణం కేసులు, 36 వరకట్న నిషేధ చట్టం కింద నమోదైన కేసులు, 8 గృహ హింస నిషేధ చట్టం కింద నమోదైన కేసులు, 6 ముందస్తు రాజీ భరణం కేసులు మొత్తం 72 కేసులు పరిష్కరించారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణకు సహకరించిన న్యాయవాదులు, పోలీసులు, ప్రభుత్వ సంస్థలు, న్యాయస్థాన సిబ్బందికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున కార్యదర్శి కె.రత్నకుమార్ ధన్యవాదాలు తెలిపారు.

'పది' కేంద్రంలో వసతులు పరిశీలించిన డీఈఓ

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రంగా ఏర్పాటు చేసిన గుజ్జనగుండ్లలోని రామిశెట్టి రామారావు నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలను శనివారం డీఈఓ పి.శైలజ పరిశీలించారు. సంబంధిత పాఠశాలలో కొత్తగా టెన్త్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో తరగతి గదులు, తాగునీటి వసతి, టాయిలెట్లకు సంబంధించిన సదుపాయాలను పరిశీలించి, ఉపాధ్యాయులతో మాట్లాడారు. 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అంజేసిన ట్యాబ్స్ వినియోగాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను పరిశీలించారు. విద్యార్థులందరూ పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం ఎస్.రామకృష్ణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆపద్బాంధవులకు అభయం

అశోక్ తన స్నేహితుడితో కలిసి మంగళగిరి నుంచి గుంటూరుకు బైక్‌పై వెళుతున్నాడు.. నంబూరు దగ్గర్లో రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరు రక్తపు మడుగుల్లో పడి ఉండడం గమనించాడు.. వెంటనే తన బైక్ ఒక పక్కన ఆపుకొని, వారి దగ్గరకు వెళ్లాడు.. తీవ్ర గాయాలపాలైన వారిని దగ్గర్లోని ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అంబులెన్స్‌కు ఫోన్ చేద్దామని ఫోన్ తీయగా, అరే మనకెందుకురా లేనిపోని రిస్క్.. తర్వాత పోలీసు కేసులు, కోర్టులు చుట్టూ తిరగడం మనకు అవసరమా.. అంటూ స్నేహితుడు నివారింపజూశాడు.. అయినా మనసొప్పని అశోక్ 108కి ఫోన్ చేసి, వారితో పాటు వెళ్లి క్షతగాత్రులను ఆస్పత్రిలో జాయిన్ చేసి వచ్చాడు. మారిన నిబంధనల దృష్ట్యా గతంలో వలే కేసులు, కోర్టుల చుట్టూ తిరిగేది లేదని తెలుసుకుని హమ్మయ్యా.. అనుకుని బాధితులను కాపాడాననే తృప్తితో ఇంటిబాట పట్టాడు.

– తాడేపల్లి రూరల్

- అందరూ 'గుడ్ సమారిటన్'లు అవ్వొచ్చు
- రోడ్డు ప్రమాద క్షతగ్రాతులకు సాయంచేస్తే వేధింపులు ఉండవు
- సుప్రీంకోర్టు సరికొత్త మార్గదర్శకాలు
- గోల్డెన్ అవర్‌లో రక్షిస్తే అవార్డులు, రివార్డులు



రోడ్డు ప్రమాద దృశ్యం (ఫైల్)

రోడ్డు ప్రమాదాల్లో క్షతగ్రాతులకు సాయం అందించేందుకు ఇప్పటివరకు ప్రభుత్వ నిబంధనలు గుదిబండగా ఉండేవి. ఈ తలనొప్పి మాకెందుకులే అంటూ బాధితులను ఆదుకునేందుకు ప్రజలు వెనకడుగు వేసేవారు. ఇకపై ప్రమాద బాధితులకు సాయం చేసేవారిని ఎలాంటి వేధింపులకు గురిచేసేందుకు వీల్లేదు. వివరాలు సైతం గోప్యంగా ఉంచుతారని అధికారులు చెబుతున్నారు. రోజూ ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరగడం సర్వసాధారణమైంది. ఎంతోమంది తీవ్ర గాయాల పాలై అత్యవసర సమయంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదం జరిగిన గంటలోపు క్షతగాత్రులకు వైద్యసేవలు అందిస్తే వారిని బతికించేందుకు వీలుంటుంది. బాధితుల అత్యవసర పరిస్థితి చూసి ఎవరైనా ఆసుపత్రిలో చేర్పిస్తే నిబంధనల మేరకు పోలీసులు వివరాలు సేకరించేందుకు గంటల తరబడి నిలిపివేసేవారు. ఇది చాలదన్నట్లు కేసులు అంటూ కోర్టుల చుట్టూ తిప్పేవారు. దీంతో ఈ తలనొప్పి మాకెందుకులే అని ప్రజలు వెనకడుగు వేసేవారు. అయితే గుడ్ సమారిటన్ పేరిట తెచ్చిన చట్టం ప్రకారం ఇటువంటి చిక్కులు లేకుండా స్వేచ్ఛగా సాయం చేయొచ్చు. అంతేకాకుండా గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులను తీసుకొస్తే వారికి రూ.5వేలు పారితోషికం అందించాలని చట్టం చెబుతోంది.

గెజిట్ నోటిఫికేషన్ ద్వారా...

రోడ్డు ప్రమాదంలో బాధితులకు తక్షణ సాయం అందించి, సమీపంలోని ఆసుపత్రికి తరలించేందుకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా కేంద్ర ప్రభుత్వం సరికొత్త నిబంధనలతో సుప్రీంకోర్టు 2016 జనవరి 21వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ రాజధాని ఢిల్లీకి చెందిన సేవ్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రమాద బాధితులకు సాయం అందించేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. దీనికి 'గుడ్ సమారిటన్' అని నామకరణం చేసి ప్రభుత్వం చట్టం చేసింది. దీని ప్రకారం ప్రమాద బాధితులను ఆస్పత్రిలో చేర్పించిన వారి వివరాలను తప్పనిసరిగా తెలపాల్సిన అవసరం లేదు. వారు స్వచ్ఛందంగా కోర్టుకు వచ్చి సాక్ష్యం చెబుతామంటేనే పోలీసులు వారి వివరాలను నమోదు చేసుకోవాలి. లేనిపక్షంలో క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించి రక్షకులు వెళ్లిపోవచ్చు.

గుడ్ సమారిటన్ చట్టం ఏం చెబుతోంది..

- పోలీసులు గుడ్ సమారిటన్ (సాయం చేసేవారు)లను విచారణ కోసం పిలవకూడదు.
- ఆస్పత్రులు ప్రమాద బాధితులకు చికిత్స చేయడానికి నిరాకరించకూడదు. ప్రథమ చికిత్స కోసం రుసుము వసూలు చేయకూడదు.
- గుడ్ సమారిటన్‌లకు సివిల్, క్రిమినల్ కేసుల నుంచి రక్షణ ఉండాలి.
- గుడ్ సమారిటన్‌లు తమ గుర్తింపును వెల్లండించాల్సిన అవసరం లేదు
- సాయం చేసేవారు ప్రత్యక్ష సాక్షిగా ఉండడాన్ని ఎంచుకోవచ్చు. అది బలవంతమై ఉండకూడదు.

భయం భయంతో రక్షించా...



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని రక్షించాను. అయితే పోలీసులు కేసు నమోదు చేసి స్టేషన్, కోర్టు చుట్టూ తిప్పుతారేమోనని భయం వేసింది. అయినా ప్రాణాపాయంలో వున్న వ్యక్తిని కాపాడాలన్న ఉద్దేశంతో భయం పక్కన పెట్టి ఆ వ్యక్తిని ఆస్పత్రిలో చేర్పించా. ప్రస్తుతం ఆ వ్యక్తి కోలుకోవడం సంతోషంగా ఉంది. రక్షించిన వారిని ఇబ్బందులకు గురిచేయకూడదనే చట్టం ఉన్నట్లు అప్పుడు తెలియదు. ఈ చట్టంపై అధికారులు అవగాహన కల్పించాలి.

– మువ్వల ప్రసన్నకుమార్

కాపాడిన వారిని ఇబ్బంది పెట్టం



ఎక్కడైనా, ఎప్పుడైనా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించడం ద్వారా బాధితుడు కోలుకుంటాడు. కాపాడితే పోలీసుల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉంటాయోనని భయాందోళన చెందాల్సిన అవసరం లేదు. క్షతగాత్రుడిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచి వివరాలు, చిరునామా చెప్పి వెళ్లిపోవచ్చు. గుడ్ సమారిటన్ చట్టంపై ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రి, పోలీస్ సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

– శేషగిరిరావు, తాడేపల్లి సీఐ

ఈదురుగాలుల బీభత్సం

విరిగిపడిన విద్యుత్ స్తంభాలు



నకరికల్లు – మాచర్ల రహదారిలో లారీపై చెట్టు కూలిన దృశ్యం

నకరికల్లు: ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. శనివారం సాయంత్రం ఈదురుగాలులలో కూడిన వర్షంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. నకరికల్లు పరిధిలోని పలుచోట్ల 70కి పైగా విద్యుత్‌స్తంభాలు నేలకొరిగాయి. స్థానిక ఎస్టీకాలనీలో పదికి పైగా రేకుల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. గోడలు కూలిపోయాయి. పలుచోట్ల ఇళ్లపై చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి. మొత్తం 30కి పైగా భారీ వృక్షాలు నేలకొరిగాయి. ఈదురుగాలి ధాటికి అద్దంకి–నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై కంటైనర్‌లారీ డివైడర్‌పై పడిపోయింది. నకరికల్లు– మాచర్ల రహదారిలో వైజంక్షన్ వద్ద భారీ వృక్షం పడింది. నర్సింగపాడు సమీపంలో కారుపై మరో వృక్షం పడింది. స్థానిక పీహెచ్‌సీ ప్రధానగేటుకు ఎదురుగా భారీ వృక్షం కూలడంతో బయటకు వచ్చేందుకు సిబ్బంది ఇక్కట్లు పడ్డారు. పొక్లెయిన్ సహాయంతో చెట్టును బయటకు తీసి సిబ్బందిని బయటకు రప్పించారు. మాచర్ల – నకరికల్లు రహదారికి అడ్డంగా భారీవృక్షం కూలడంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ నిలిచింది. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అతికష్టం మీద రోడ్లకు అడ్డంగా పడిపోయిన చెట్లను తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలోను చెట్లు విరిగిపడ్డాయి.

కూలిపోయిన కోళ్లఫారం

నకరికల్లులోని పిడుగురాళ్ల రహదారిలో నకరికల్లుకు చెందిన రావుకొండలు సుమారు రూ.25లక్షలు వెచ్చించి కోళ్లఫారం ఏర్పాటు చేసుకోగా ఈదురుగాలికి పూర్తిగా నేలకూలింది. స్థానిక పాతూరులో మస్తాన్‌వలి కోళ్లఫారం ఏర్పాటు చేసుకోగా పూర్తిగా నేలకూలింది. కోళ్లు చనిపోయాయి.

ఇళ్ల నిర్మాణాలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కలెక్టర్ విజయకృష్ణన్




తిమ్మనపాలెంలో లబ్ధిదారుడితో మాట్లాడుతున్న కలెక్టర్

మేదరమెట్ల: జగనన్న కాలనీల్లో ఇంటి స్థలం పొందిన ప్రతి లబ్ధిదారుడు సత్వరమే నిర్మాణాలు చేపట్టేలా చూడాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కొరిశపాడు మండల పరిధిలోని తిమ్మనపాలెం, మేదరమెట్ల గ్రామాల్లోని జగనన్న కాలనీలను కలెక్టర్ శనివారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లోని నిర్మాణాలపై నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని అధికారులను హెచ్చరించారు. ఇంతమంది అధికారులు, సిబ్బంది ఉన్నప్పటికీ లక్ష్యాలను పూర్తి చేయడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ఇప్పటివరకు జగనన్న కాలనీల్లో నిర్మాణాలను ప్రారంభించని వారి పట్టాలను వెంటనే రద్దు చేయాలని చెప్పారు. అలాగే కొత్తగా ఇంటి నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 90 రోజుల్లో పట్టాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని లబ్ధిదారులను గ్రూపుల్లో చేర్పించి వారికి రుణాలు అందేలా చర్యలు చేపట్టాలని వెలుగు అధికారులకు ఆమె సూచించారు. కాలనీల్లో విద్యుత్, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరక్టర్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఈ విద్యాసాగర్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ టి.రవికుమార్, చీరాల ఆర్డీఓ సరోజిని, ఎంపీడీఓ సురేష్ బాబు, డీఈఈ శర్మ, ఇన్‌చార్జి తహసీల్దార్ రాజశేఖరరెడ్డి, ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, మేదరమెట్ల, తిమ్మనపాలెం సర్పంచ్‌లు బొనిగల ఎలీశమ్మ, సాదినేని లక్ష్మీకుమారి, సచివాలయం ఉద్యోగులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బంగినపల్లి టన్ను రూ.60 వేలు

- నున్నలో మామిడి వ్యాపారం ప్రారంభం
- రాజస్థాన్ రాష్ట్రానికి ఎగుమతులు



నున్న మ్యాంగో మార్కెట్లో బంగినపల్లి మామిడి కాయలను ప్యాకింగ్ చేస్తున్న కూలీలు

విజయవాడరూరల్: మండలంలోని నున్న మ్యాంగో మార్కెట్లో మామిడి కాయల వ్యాపారం ప్రారంభమైంది. వ్యాపారులు శుక్రవారం పూజలు చేసి ఈ ఏడాది మామిడి క్రయవిక్రయాలను ప్రారంభించారు. నెక్కలం గ్రామానికి చెందిన కోటియ్యగారి శ్రీను బంగినపల్లి రకం పది టన్నుల మామిడికాయలను తీసుకురాగా రాజస్థాన్ రాష్ట్రంలోని జోధ్‌పూర్‌కు ఎగుమతి చేశారు. టన్ను రూ.60 వేల చొప్పున ధర పలికింది. నున్న మ్యాంగో మార్కెట్లో 70 షాపుల్లో ఏటా మామిడి వ్యాపారం జరుగుతుంది. ప్రస్తుతం ఐదు షాపుల్లో వ్యాపారం ప్రారంభమైంది. నున్న, అడవినెక్కలం, చాట్రాయి ప్రాంతాల రైతుల మామిడి తోటల్లో కాయలను కోసి ఎగుమతి చేస్తున్నారు. ఉగాది తర్వాత పూర్తి స్థాయిలో క్రయవిక్రయాలు జరుగుతాయని వ్యాపారులు తెలిపారు. ఢిల్లీ, మహారాష్ట్ర, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుంచి వ్యాపారులు వచ్చి కాయలు కొంటారని పేర్కొన్నారు.

భవిత పదిలం.. భద్రత పటిష్టం

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరగనున్న పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్న తరుణంలో పరీక్ష కేంద్రాలను పూర్తిస్థాయి భద్రత నిలయాలుగా మార్చుతోంది. భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఉండే విద్యార్థులు హాల్ టికెట్‌తో వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాసి వెళ్లేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించడమే ధ్యేయంగా గతంలో ఎన్నడూ లేని రీతిలో పటిష్టమైన చర్యలు చేపడుతోంది.

– గుంటూరు ఎడ్యుకేషన్

హై సెక్యూరిటీ జోన్లుగా టెన్త్ పరీక్ష కేంద్రాలు

- పేపర్ లీకేజీ, మాల్ ప్రాక్టీసులకు తావులేని విధంగా పకడ్బందీగా ఏర్పాట్లు
- ప్రశ్న పత్రంపై ఏడు అంకెల ప్రత్యేక కోడ్
- పరీక్ష కేంద్రంలో సీరియల్ నెంబర్ వారీగా విద్యార్థులకు పంపిణీ
- ఓఎంఆర్ షీట్, ఆన్సర్ బుక్‌లెట్‌లో ఏ ఒక్క పేజీని చింపినా మాల్ ప్రాక్టీసుగా పరిగణింపు
- పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు నిషేధం
- విద్యార్థులు హాల్‌టికెట్‌తో వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాసి వెళ్లేలా ఏర్పాట్లు



గుంటూరులో 'పది' పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థినులు

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు లేని విధంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విధించిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు. అధికారులు టెన్త్ పరీక్ష కేంద్రాలను హై సెక్యూరిటీ జోన్లుగా మార్చివేశారు.

మాల్ ప్రాక్టీసులకు తావులేని విధంగా ..

ఏడాది పొడవునా ఎంతో శ్రమించి, పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతో హాజరయ్యే సమయంలో ఎక్కడో ఒక చోట ప్రశ్నపత్రం లీకేజ్ అయ్యిందంటూ వచ్చే వదంతులతో విద్యార్థులు ఎంతో ఆందోళనకు గురి కావడం జరుగుతోంది. అయితే గతేడాది చోటు చేసుకున్న పేపర్ లీకేజీ సంఘటనల దృష్ట్యా అప్రమత్తమైన ప్రభుత్వం పరీక్ష కేంద్రాల్లోకి కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ మినహా, ఇతర ఎటువంటి సామగ్రిని తీసుకెళ్లకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు పరీక్షల నిర్వహణలో కఠినంగా వ్యవహరించనుంది.

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకే బాధ్యతలు..

టెన్త్ పరీక్షల విధి నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు, డీఓలు, ఇన్విజిలేటర్లతో పాటు రూట్ అధికారులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులనే నియమిస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకురావడంపై నిషేధం విధించిన ప్రభుత్వం డీఓలు, ఇన్విజిలేటర్లతో పాటు చీఫ్ సూపరింటెండెంట్లు వద్ద సైతం సెల్‌ఫోన్లు ఉండేందుకు అనుమతించలేదు. పరీక్ష విధులకు వచ్చే సమయంలో ఇన్విజిలేటర్లు తమ వెంట సెల్‌ఫోన్లు తీసుకురావద్దని, ఒక వేళ తెచ్చినా వాటిని భద్రపర్చేందుకు పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి ఏర్పాట్లు లేవని విద్యాశాఖాధికారులు స్పష్టం చేస్తున్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్న దృష్ట్యా, విద్యార్థులను పూర్తిస్థాయిలో సంసిద్ధం చేయడంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచిస్తున్నారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హాజరుకానున్న 69,412 మంది విద్యార్థులు..

టెన్త్ పబ్లిక్ పరీక్షలకు మూడు జిల్లాల పరిధిలో 368 కేంద్రాల పరిధిలో 69,412 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. గుంటూరు జిల్లాలో 27,714 మందికి 138, పల్నాడులో 24,354 మందికి 127, బాపట్ల జిల్లాలో 17,344 మంది విద్యార్థులకు 103 కేంద్రాల చొప్పున పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఏడు అంకెలతో కూడిన ప్రత్యేక కోడ్.

- పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఇచ్చే ప్రశ్న పత్రంపై ఏడు అంకెలతో కూడిన ప్రత్యేక కోడ్ ముద్రిస్తారు. తద్వారా ఏదైనా సెంటర్ నుంచి ప్రశ్నపత్రం లీక్ అయితే, అది ఎక్కడ జరిగిందో గుర్తించే విధానాన్ని విద్యాశాఖ అమల్లోకి తెచ్చింది. విద్యార్థులకు వారి రోల్ నంబరు ఆధారంగా సీటింగ్ అరేంజ్‌మెంట్లతో పాటు ఓఎంఆర్ షీట్, ప్రశ్న పత్రాలను విద్యార్థులకు సీరియల్ నెంబర్ వారీగా పంపిణీ చేయనున్నారు.
- ప్రతి విద్యార్థికి 24 పేజీలతో కూడిన ఆన్సర్ బుక్‌లెట్‌ను ఇవ్వనున్నారు. అదనంగా పేపర్లు అవసరమైతే 12 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తారు. కాగా విద్యార్థులకు ఇచ్చిన ఓఎంఆర్ షీట్, ఆన్సర్ బుక్‌లెట్‌లలో ఏ ఒక్క పేజీని చింపినా మాల్ ప్రాక్టీసుగా పరిగణించే విధంగా కఠినమైన నిబంధనలు అమలు పరచనున్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■2022-2023 తెనాలి జీనియస్ కాలేజ్ ఆఫ్ పారా మెడికల్ సైన్స్ D.A.N.S. డిప్లొమా ఇన్ ఎనస్థీషియ, హెల్త్ అసిస్టెంట్ (Male) అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ పాస్. నం: 9491884920

■10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర: శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt: 8008145999

■ఆర్మీ కోచింగ్: అగ్ని వీరుల సెలక్షన్ కోసం మరియు మహిళా పోలీస్ సెలక్షన్ కోసం, ఆర్మీ ట్రైనింగ్ ఫిజికల్ కోచింగ్ నెలపాటు ఫ్రీగా ఇవ్వబడును. ✆ 91003 77638.

DISTANCE EDUCATION

■ఆంధ్రా యూనివర్సిటీ (డిస్టెన్స్ మోడ్) B.A., B.Com., B.Sc., B.ZC, M.A., M.Com., M.Sc., MBA - Hosp. Admn. అడ్మిషన్స్ : శ్రీ మగుణ అకాడమీ, లబ్బీపేట, VJA. Ph : 92464 73036, 92904 36591. ప్రాక్టికల్ & ఎగ్జామ్ సెంటర్ : శ్రీ మగుణ డిగ్రీ కాలేజ్, కలిదిండి, కృష్ణా. ఫోన్ : 92928 05501

COACHING

■షార్ట్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2023. అత్యుత్తమ ఫాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు 7386551911, 7396755801

FREE COACHING

■15-35 సం॥ల మధ్య స్త్రీలకు కంప్యూటర్స్, DCA,DTP,టాలీ,సి,జావా,పైథాన్& స్పోకెన్ ఇంగ్లీష్ ఫ్రీ గా నేర్పించి జాబ్స్ ఇవ్వబడును. బ్రాడీపేట, గుంటూరు. 86390 24439

FREE EDUCATION

■ఉచితశిక్షణ: స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, DTP, MS Office Gnt జిల్లా గ్రామీణ నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం DDUGKY స్కీం ద్వారా 4నెలలు ఉచిత శిక్షణ, హాస్టల్. 9346594059

FREE TRAINING

■Praise The lord పేద అమ్మాయిలకు Hyd-కూకట్‌పల్లిలో ఫ్రీ-వసతి, HR మేనేజ్ - మీడియా ప్లేస్‌మెంట్-డిగ్రీ ముగి॥ సర్టిఫికేట్ అకౌంట్స్ + ప్రొఫెషనల్ కోర్సుల 100% ట్రైనింగ్ తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆదాయం. డిగ్రీ + స్మార్ట్ ఫోన్ మస్ట్. Ph: 9182242932

REAL ESTATE

■గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKC రోడ్, భవానీ & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, బాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955

■గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & మల్లికార్జునపురం కాలనీ & జనచైతన్య వెంచర్‌లో అజయ్,విజయ్, ప్రగతి, అర్జున్, దివ్య, భారతి ప్లాట్లు అ/కొ. నం॥ 9848866831, మన్నెం లక్ష్మీ గార్డ్

■గుంటూరు జిల్లాలో జనచైతన్య ప్లాట్లు, ఇల్లు పొలములు అమ్మదలచిన /కొనదలచినా సం॥ 9849558378. సాయి హనుమా రియల్ఎస్టేట్.

■హైదరాబాద్ & గుంటూరు, గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెదకాకాని మొదలగు గ్రామాల లోని ఇళ్ళు, స్థలములు, పొలములు, ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ. ✆ 93912 89338

■గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి, కల్పతరువు, శక్తినగర్, భవానీనగర్, జనచైతన్య, బాష్యం, సొసైటీ, లాం, చలపతి, GPR, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, ప్రైవేట్ వెంచర్స్‌లో ప్లాట్స్ అ/కొ॥ 8553555779

■గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్పతరువు, లాం, చలపతి, సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ॥ 9492770739

■గుంటూరుగోరంట్ల,మధురానగర్ 1,అంజలి, కల్పతరువు,టీచర్స్‌కాలనీ,శక్తినగర్,భవానీనగర్,లాం, చలపతి, రాజీవ్ టౌన్‌షిప్స్, GPR, అగతవరప్పాడు, జనచైతన్య ప్లాట్లు అ/కొ॥ 8639001165, 9849473838

■విజయవాడ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళు స్థలములు పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ. 6281484079

FOR SALE

■చీరాలలో అకృతిసిల్క్స్ కాంప్లెక్స్ నందు కల షాప్ నెం 39 గ్రౌండ్‌ఫ్లోర్ 15x10 (6,600/- అద్దెవస్తుంది) అమ్మకానికి కలదు. ఆసక్తి కలవారు నం॥ ✆ 93819 48119

FLAT FOR SALE

■గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డులో 80అ॥రోడ్డు ఫేసింగ్ అపార్ట్‌మెంట్ 3BHK 1600Sft నార్త్ ఫేసింగ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. ఫుల్ ఫినిష్డ్ అద్దె 13,000/- 8885931852, 9494152019

■గుంటూరు-నల్లపాడు మెయిన్‌రోడ్‌లో 6 ఎకరాలలో, గేటెడ్ కమ్యూనిటీలో 2BHK, 3BHK లగ్జరీ ఫ్లాట్స్, 4200 per sft అమ్మబడును. కాల్ జన్యూన్ కస్టమర్స్: 8019999582

■గుంటూరు కృష్ణనగర్ 3వలైను మె॥రోడ్డుకు దగ్గరలో చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు వద్ద బ్లూసమ్స్ అపార్ట్‌మెంట్‌తో (ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్ మాత్రమే) ఫ్లాట్ నెం. 501, 3BHK, 2000SFT ఫుల్‌ఫినిష్డ్‌ఫ్లాట్ అమ్మబడును: 8886554469

■బృందావన్ గార్డెన్స్ 7వ లైను (విజేత ప్రక్కన) మయూర్ గ్రాండ్ అపార్ట్‌మెంట్ నందు గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 3 BHK (2000 Sft) లగ్జరీఫ్లాట్ అమ్మకం. సంప్ర: 9493445666

■రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్‌కి దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft).E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■GNT Udyogangar, 2nd Line E/F, St-Loors(Floor 1 flat) 3 BHK 2500 sft Full Deluxe Flats Lift Car Parking KASU BROTHERS. Con:9704655630



■3BHK Flat for Sale @ Sri Sai Sannidhi Near Kaza Toll Gate Mangalagiri Opp to Nagarjuna University. Ph: 9491062255.

■తెనాలి, సాలిపేట టెలిఫోన్ exchange ప్రక్కరోడ్డులో ఫ్లోర్‌కి ఒకటి చొప్పున ఇండిపెండెంట్ డ్యుప్లెక్స్ 3 BHK తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ (1529 Sft) మరియు Swaraj థియేటర్ వెనుక జోగయ్య వీధిలో 2 ఈస్ట్ ఫేస్ ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3 BHK (1841) ఫ్లాట్స్ అమ్మకం ✆ 90525 55999, 92485 31132

■పర్ణిక నివాస్ : ఇన్నర్ రింగ్ రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటైన్ తో 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50L కే అమ్మబడును. ఫోన్ : 9848110543, 7093809070

HOUSE FOR SALE

■100 గజాల ఉత్తరం ఫేసింగ్ ఫుల్‌ఫినిష్డ్ 2 BHK, G+1 కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు. సాయికృష్ణనగర్, 2వ లైను, IPD కాలనీ, గుంటూరు. 9110368407

■2 అంతస్తులో ఇల్లు, వెంగళాయ పాలెం, నల్లపాడులో 2BHK (1 వంటగది) అమ్మబడును. 116 గజాలు (bform) నం. 8790027524

■బాపట్ల రామకృష్ణాపురం మెయిన్ రోడ్డుపై 100 గ.ల్లో 2 ఫ్లోర్స్ గల ఉత్తరం ఫేస్ బిల్డింగ్ & 176 గ॥ల్లో 16 గదులు, 4 పోర్షన్లు 25 వేలు అద్దె వచ్చు 2 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకం. ✆ 94924 33953

LAND FOR SALE

■పట్టాభిపురం'0' వలైనులో యాపిల్ టవర్స్ ఉత్తరం వైపు తూర్పు ఫేసింగ్ 35.6x88.1 కొలతలతో 347.3 గజముల స్థలము అమ్మకమునకు కలదు: 7287001111

■తాళ్లూరు గ్రామం, తాళ్లూరు మండలం, ప్రకాశం జిల్లా నందు గల 2 ఎకరాల 90సెంట్లు (2) పీసు గురజాలలో గుంటూరు నందు 3ఎకరాల 90 సెంట్లు అమ్మబడును. 8790410756

■For Sale Single bit prime Land of 163 Acres. Clear title. Near Highway. road-front. Excellent environment for living, business and agriculture. Red soil with high iron content. Nawabpet (V),Chityala(M),Jayashankar Bhupal pally (D). Contact: 7675868777, 9390085828, info@amodagroup.com

OLD BUILDINGS

■పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగల కొట్టి నెలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్లు తీయబడును: 9849787575, 7013601818

■పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. 9708290782, 9700442419

PLOT FOR SALE

■గుంటూరు నుండి 8కి.మీ బుడంపాడు వద్ద వెంచర్స్‌లో చ.గ రూ.4500/-, హైవే రోడ్ దగ్గర 33అ.తారురోడ్స్, కరెంట్ చ.గ. రూ.8500/- స్పాట్ రిజిష్ట్రేషన్. 8317528182

■గుంటూరు సమీప వెంగళాయపాలెం మెయిన్ రోడ్డుకు అర కిలోమీటర్ దూరంలో అభినందనరోడ్ దగ్గరలో 504 చ॥గ॥ స్థలం అమ్మబడును. సంప్ర: 9052365959

■గుంటూరు జిల్లా, తాడికొండ గ్రామము లోని MRO ఆఫీస్ దగ్గర 3557.4 చ॥గ॥ల స్థలము SBI ఈ-వేలం ద్వారా అమ్మకమునకు కలదు. ఫోన్ 8308081167

■గుంటూరు ఆర్టీసీ కాలనీ గాంధీ నగర్ మెయిన్ రోడ్డు ఇళ్ళ మధ్యలో 90 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. వెడల్పు 20 పొడవు 40 సంప్ర॥ 9985103036

■గుంటూరు RTC బస్టాండ్ వద్ద అశ్విని ఆసుపత్రి ఎదురుగా రెండు ప్లాట్లు (340 చ॥గ॥& 250చ॥గ॥) మరియు నల్లపాడు గొర్రెలమండి సమీపంలో రెండుప్లాట్లు (ఒక్కొక్కటి 186 చ॥గ॥ అమ్మకానికి కలవు: 9849115045, 9493391954

■మార్టూరు-జొన్నతాళి X రోడ్డు Reg. No.2559/2022. 263.3గ॥ (5.5సెంట్లు) సెంటు 1 లక్ష 50 వేలు. హైవే నుండి 5వ ప్లాటు, తారు రోడ్డు: 9182376819

■గజం 8000/-, తాడికొండ క్రాస్ రోడ్డులో (గుంటూరు - అమరావతిరోడ్డు), పెట్రోల్ బంక్ వెనుక, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గరలో, స్పాట్ రిజిష్ట్రేషన్ ప్లాట్స్ కలవు. కాల్ : 9392297102

RENT

■Commercial Building for Rent. 1st Floor 2500 Sft, 2nd Floor 25000Sft, 3rd Floor 1495 Sft in Prime area, Tirupati. 83280 37330.

■తెనాలి-బుర్రిపాలెంరోడ్‌లో గుప్తా కాలేజ్ వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనో ప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా/విడివిడిగా అమ్మకం/అద్దెకు. 9440220551, 8500514024

TOLET

■గుంటూరు-సంగడిగుంట, మారెమ్మవారి వీధిలో ఇండిపెండెంట్ హౌస్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ అన్ని సౌకర్యలతో అద్దెకు కలదు. సంప్ర॥ 8106635708, 7075557837

■గుంటూరు శ్రీనగర్ 7/7లైనులో 2వ అడ్డరోడ్డు అయ్యప్పరెడ్డి నిలయం 1BHK గ్రౌండ్‌ఫ్లోర్ హౌస్ 24గం॥ మంచి సౌకర్యం గలది. అద్దెకు ఇవ్వబడును. కేవలం హిందువులకు మాత్రమే: 9346475774

■Shop / Show Room, East Facing, North East Corner Building 4 Shops, Each 300Sft (Total 1200 Sft) can take Single, Double (or) Total Shops as your requirement. Full Furnished with tiles, ceiling, LED, Fans, Toilet etc. Each Shop 20,000 Rent, Arundelpet, 13th Lane, 2nd Cross Road, Guntur. 8464010865

■తాడేపల్లిలో Airconditioned and Semi Furnished, 2500 Sft. 3BHK Flat, Rent 30,000/- Ph : 9949309449

TOLET COMMERCIAL

■గుంటూరు RTC Bustand దగ్గర మణిపురం బ్రిడ్జి ప్రక్కన శ్రీ కృష్ణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఆవరణలో గల 10,000Sft బిల్డింగ్ ఆఫీసులకు హాస్పటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును: 8409299999

■గుంటూరు, అమరావతిరోడ్ ఒబ్రీన్ రెస్టారెంట్ వెనుక 200గజాలు స్థలం కమర్షియల్స్‌కు అద్దెకు కలదు. ఇండియన్ బ్యాంక్ ఫ్రంట్ ఉన్న షాప్స్ 600Sq Yds అద్దెకు కలదు. మెడికల్స్‌కు అనుకూలం: 9949092993

■గుంటూరు, బృందావన్ గార్డెన్స్ మెయిన్‌రోడ్, కోస్టల్ బ్యాంక్ పైన 2వ ఫ్లోర్ 2200 అ॥ కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. ఫోన్ : 98490 94439

SERVICES

■పర్సనల్, బిజినెస్,ప్రాపర్టీ, ల్యాండ్స్ & వ్యవసాయ భూములపై మార్టిగేజ్ చేసుకొని అతి తక్కువ వడ్డీకి వారం రోజులలో రుణంఇవ్వబడును. ఏజెంట్స్ కావలెను. 8598800260, 8901923173.

ASTROLOGY

■శ్రీ బాలాజీ అనుగ్రహ జ్యోతిష్య పీఠం పండిట్: శ్రీ బాలాజీ అనుగ్రహ ఆరదనతో విద్య, ఉద్యోగం, భార్యా భర్తల గొడవలు, కోర్టు కేసులు, వ్యాపారం, సంతానం, సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్న ఫోన్ ద్వారా పరిష్కారం. Ph: 9902893454

BUSINESS OFFER

■అద్భుతమైన ఆదాయం కొరకు. మీ పని/ ఉద్యోగం/ వ్యాపారం చేసుకుంటూ మా వెంచర్స్‌లో ప్లాట్లు సేల్ చేయుటకు కావలెను. పూర్తి సపోర్ట్ ఇవ్వబడును. అందరూ అర్హులే. 8317528192

CHANGE OF ADDRESS

■కస్టమర్లకు విజ్ఞప్తి : కార్తికేయ HP గ్యాస్ ఏజన్సీ త్వరలో Dr. No:32-719, Shop No. 28 సుభాని నగర్, 1వలైనుకి ఆఫీస్ మార్పబడుతుంది. కావున కస్టమర్లు గమనించవలసినదిగా మనవి. ఇట్లు కార్తికేయ HP గ్యాస్ ఏజన్సీ, చిలకలూరిపేట సంప్ర॥ 08647-255944, 9398468685

MARRIAGE SERVICES

■ఓష్టి రజక, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, గవర్నమెంట్,ప్రవేట్, బిజినెస్, హైరిచెస్, 1వ, 2వ, లేటు, దేశి, విదేశి సంబంధములు కొరకు సంప్ర॥ 9885198477

వధువు కావలెను

■Mala, 27 సం॥ H - 5'9" Fair, Bank Asst.Manager వరుడుకు తగిన వధువు కావలెను. జాబ్ చేసే వధువుకు ప్రాధాన్యత. నో బ్రోకర్స్: 9493656812, 8332925839

PEST CONTROL

■చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్ 8978672824, 9848131213

SHOP FOR SALE

■ఎడ్లపాడు & గుండవరంలో మంచి రన్నింగ్ గల చికెన్ షాప్ లీజ్ లేదా అమ్మకానికి కలదు. ఓనర్ ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారు. Ph: 7013695372

TOURS & TRAVELS

■చార్‌ధామ్ యాత్ర 12-6-23, 3tier ఏసి రైలు. 16రో॥ టికెట్ ఒక్కింటికి 32వేలు, అమర్‌నాథ్ యాత్ర 28-6-23, 16రో॥ టికెట్ ఒక్కింటికి 30వేలు ST ట్రావెల్స్. 9885853240

VAASTU

■గౌరు తిరుపతిరెడ్డి గౌరువాస్తు M.మునెయ్య వాస్తు విజ్ఞానశాస్త్రి, పూర్తివాస్తు కొరకు సంప్రదించండి. ఆంధ్ర/ తెలంగాణా ఎక్కడికైనా రాగలము. 100% గ్యారంటీ. సంప్ర: 9640984570, 9177034145

WANTED

■గుంటూరు సిటీలోని మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో 24గం॥ ఉంటూ క్లీనింగ్ పనులు చేయుటకు చెడు అలవాట్లు లేని వాచ్‌మెన్ కావలెను. జీ:7K-10K: 8919422369

■గుంటూరు సిటీ & గోరంట్లలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం॥ డ్యూటీ - 12000/- షరతులు వర్తిస్తాయి.: 7989846468

■ప్రముఖ సంస్థ గుంటూరు పనిచేయుటకు పనివారు, టెలికాలర్స్, DTP ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్ స్త్రీలు, మహిళలు కావలెను. మంచిజీతం. సంప్ర॥ 8639578021

■KP హెల్త్‌కేర్ సర్వీస్ నందు ఇంటి దగ్గర ఉండి పేషంట్స్, బేబీకేర్, వృద్ధులను చూసుకొనుటకు (కేర్ టేకర్స్) అర్జెంటుగా కావలెను. వ:18-55సం॥లోపు జీ:10-18వేలు: 7989634679, 9966818800

■Wanted for structural consultancy firm degree or diploma holder in civil engineering with proficiency in AUTO CAD and aptitude towards design. Salary comensurate with qualification and experience: 9848016447, 0863-2240983

■గుంటూరు సిటీ NGGO's కాలనీలోని ప్రముఖ లేడీస్ బ్యూటీ పార్లర్ నందు పని చేయుటకు అనుభవం గల లేడీ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైనజీతం: 9494730376

■Wanted Female D-Pharmacist or B-Pharmacist, 8H-Shift, Hospital experience lady computer operator, House keeping female workers: 8498999939, 9848992600

■గుంటూరు పట్టణంలోని ప్రముఖ లాడ్జి నందు పనిచేయుటకు అనుభవం గల రూమ్ బాయ్స్ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం: 9866132826, 0863-2335565

■నరసరావుపేట నందు గల ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు AGM, DGM, DM, మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. శాలరీ + ఇన్సెంటివ్స్ TA+DA.సంప్ర॥ 8712267169

■బాపట్లలో కస్టమర్ సేవా సంస్థ నందు ఆఫీస్ అసిస్టెంట్స్‌గా పార్ట్‌టైం/ఫుల్‌టైంలో పని చేయుటకు స్త్రీ/పు కావలెను. ధరఖాస్తులు వాట్సాప్ /మెసేజ్ ద్వారా పంపగలరు. తగిన గౌరవ వేతనం ఇవ్వబడును. 8099815211

■గుంటూరు కొత్తపేట నందు నూతనంగా ప్రారంభించిన హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్ / ఫార్మసిస్ట్ / సెక్యూరిటి / ఆయాలు కావలెను. 8567851999

■ఆఫీసులు, షోరూంలు, షాపింగ్‌మాల్స్, లి॥ కంపెనీల్లో 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ టక్షీ ఆఫీస్ వర్క్. 8010597395, 7386598895

■Wanted teachers to teach English & Social for 6th to 10th classes & for Primary with good English Spacking Skills 9494942244

■Computer Faculties Wanted in Reputed institute. Ph: 9700111165

■Wanted Experienced teachers (English Medium) Special training for freshers (B.Ed). Contact: Montessori E.M School, GNT. Ph: 8121400100

■ఇంటి పనుల కోసం బావదర బందితేని మహిళ కావలెను. 8187867462

■గుంటూరులోని ప్రముఖ విద్యాసంస్థలోని హాస్టల్ నందు పనిచేయుటకు లేడి వార్డెన్ కావలెను. మంచి జీతం. ఉచిత వసతి+ భోజనం సంప్ర॥ 8317649459, 7702328455

■Neida Junior College Wanted Lady Tele callers, Computer Operators & PRO's. Cont: 9440019049, 9948592901

■ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 9063132743

■గుంటూరులోని మెస్‌లో పార్ట్ టైం(11-30 నుండి సా॥ 5గం॥ వరకు) పనిచేయుటకు లేడీస్ కావలెను. జీతం॥ 7వేలు లోకల్ బస్ చార్జీ ఇవ్వబడును. భోజన వసతి సౌకర్యం. 9848197664

■ప్రముఖ సెక్యూరిటీ సంస్థ గుంటూరు లోకల్ సిటీ నందు బృందావన్ గార్డెన్స్, ఏటుకూరు బైపాస్, పుల్లడిగుంట నందు 12గం॥ డ్యూటీ, 10వేలు, 10th Pass/Fail. Age: 45-50. 8564079999

■AGM / RM / BM కావలెను. P.G., బిజినెస్, అడ్మినిస్ట్రేషన్, అకౌంట్స్, రికవరీ డిపార్ట్‌మెంట్స్‌లో 10సం॥ అనుభవం. రెజ్యూములను hoadvtjobs@gmail.comకు పంపగలరు.

■గుంటూరు చౌడవరంలో, బోయపాలెంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటి గార్డ్స్, సెక్యూరిటి సూపర్‌వైజర్ కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం 9848091341

■స్మైల్ డెంటల్ క్లినిక్స్ నందు పనిచేయుటకు డెంటల్ చైర్ అసిస్టెంట్స్ కావలెను. బృందావన్ గార్డెన్స్, గుంటూరు. 8500451221

■ప్రముఖ సంస్థలో జంట్స్ సెక్యూరిటి గార్డ్స్ 8గం॥ డ్యూటీతో రేపల్లె, చెరుకుపల్లి ఏరియాల లో పనిచేయుటకు కావలెను. సంప్రదించండి. అర్హత: 10th. 8106220281/6300049654

■తెనాలిలోని ప్రముఖ ఎలక్ట్రికల్ షాపు నందు పనిచేయుటకు గుమస్తాలు కావలెను. అనుభవం బట్టి మంచిజీతం. సంప్రదించండి. 8639636655

■నరసరావుపేటలోని DR కన్సల్టెన్సీ నందు జాబ్ చేయుటకు అబ్రాడ్ కన్సల్టెన్సీలో అనుభవం గల (USA/UK) సీనియర్ స్టూడెంట్ కౌన్సిలర్స్ కావలెను: 6304398723, 9603451674

■గొప్ప సదవకాశం: రియల్ఎస్టేట్ సంస్థలో GM, మార్కెటింగ్ మేనేజర్‌గా చేయుటకు ఇంటర్/ డిగ్రీ అర్హత గలవారు కావలెను. మంచి ప్యాకేజ్ ఇవ్వబడును. 9618889846

■Wanted Service Technicians, Office Executives, Office boy for Ashok Leyland Service Dealer Contact: 8499017199, 9346004721

■యూరప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగవారికి వయస్సు 20-50, 10th పాస్/ఫెయిల్, అడ్వాన్స్ కట్టక్కరలేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరప్‌లో పని చెయ్యాలనుకుంటే సంప్రదించండి. 6304981588

■Wanted NUR, LKG and UKG Mother Teachers,. 1 to 5th All Subject Teachers Sumedha High School, Guntur-4. Cell: 94408 84154

■లక్ష్మీపురం మెయిన్‌రోడ్, పాత చైతన్య కాలేజీ ఎదురు, సంప్రదాయ పిండివంటలు స్వీట్‌షాప్ నందు పిండివంటలు చేయుటకు అనుభవం గలవారు కావలెను. సేల్స్‌గర్ల్స్ కావలెను. 98865 15695

■మా సంస్థ నందు పనిచేయుటకు రియల్ఎస్టేట్ నందు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. Q:డిగ్రీ టైపింగ్+కంప్యూటర్ అనుభవం గలవారు మాత్రమే: 9885453012

■గుంటూరు సిటీలోని ప్రముఖ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు 18-45సం॥లు పురుషులు/స్త్రీలు కావలెను. జీతం: 12000 వరకు. ఫ్రీ ట్రైనింగ్: 9440353099

■కనుమూరి హాస్పిటల్స్, శనక్కాయల ఫ్యాక్టరీ రోడ్, గుంటూరు నందు పని చేయుటకు అనుభవం గల స్టాఫ్ నర్సులు (GNM/B.Sc) ఓ.పి. స్టాఫ్, రిసెప్షనిస్ట్, ఓ.పి. ఫ్లోర్ సూపర్‌వైజర్, వార్డ్ బాయ్స్, డైటీషియన్ కావలెను. ✆ 9962462441

■నర్సులు (ANM, GNM) రిసెప్షనిస్ట్ కావలెను. గుంటూరు కొత్తపేటలోని యశ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు నర్సులు, రిసెప్షనిస్ట్ కావలెను. నం: 9398281363, 9618955448

■వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యా భర్తలు కావలెను. భార్యాభర్తలకు ఉచిత వసతి కలదు. యశ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భగత్‌సింగ్ బొమ్మ సెంటర్, కొత్తపేట, గుంటూరు. నం:9398281363, 9618955448

■Unmarried లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అ. MS-Office. సంప్ర: భాను మేడమ్, బుచ్చయ్య తోట, 2వలైను (నెహ్రూనగర్) గుంటూరు-1. T:10:30 AM to 7PM.జీతం:10వేలు. 7569134943.

■తెనాలిలోని సుజికి షోరూం నందు పని చేయుటకు మేనేజర్, సేల్స్ సర్వీస్ మరియు బ్యాక్ ఆఫీసు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం బట్టి మంచి జీతం సంప్ర॥ 9989779977

■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■తెనాలిలోని ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్‌లు కావలెను. అర్హత॥ డిగ్రీ అనుభవం బట్టి మంచి జీతం సంప్రదించండి. 8977244736, 9490157852

■ప్రముఖ దంత వైద్యశాల నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & చైర్ అసిస్టెంట్స్ కావలెను. సంప్ర॥ 9515415343, 9247352111

■రెడ్‌కాండిల్ ఫార్మ్ ల్యాండ్స్ మార్కెటింగ్ చేయుటకుGM,AGM,SM,ASM,SO,SA,ఎగ్జిక్యూటివ్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్, Lic Agents, M/F కావలెను. 9985968762, 8977624599, 8341271432

■ఆర్గానిక్ ఎరువులు, పురుగుల మందులు, నర్సరీ ప్లాంట్స్, మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన ఫీల్డ్ వర్కర్స్ కావలెను. గ్రీన్ ఐకాన్ నర్సరీ గార్డెన్స్. ఫోన్ : 70953 01212

■విజయవాడలో ప్రముఖ హోంకేర్ ఆఫీస్‌కి వృద్ధులను, బెడ్‌పేషంట్ లను వారి ఇంటి వద్దే చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F కావలెను. జీతం 15-20K వసతి+భోజనం: 94942 25282, 72070 72559

■MAHENDRA GROUP OF INSTITUTIONS Wanted: Telecallers, Office Staff, Computer Operators. For Further More Details Contact : 96528 01408, 93909 86791.

■తెనాలిలోని లక్ష్మీప్రియ జ్యూయలర్స్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. Age: 25-45 years. అర్హత: Inter/Any Degree pass. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. Ph: 9848570543

■హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులకు, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640648899

■హైదరాబాద్ వృద్ధాశ్రమంలో పని॥కు 2సి॥ లేడీకేర్ టేకర్స్, 2సి॥ వంటవారు (వ: 35సం॥ ఆపైన) & ఆయాలు కావలెను. మంచి జీతం ఫ్రీ వసతి, భోజన సదుపాయం. సంప్ర: Ph: 9700006699, 7981467036.

■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి, పార్ట్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ ప్రతి రోజూ రూ. 500 నుండి రూ. 600 వరకు సంపాదించే అవకాశం. డైలీ పేమెంట్స్. సంప్ర: 9985782069.

■గుంటూరు బృందావనగార్డెన్స్ 4th లైన్‌లోగల Foris Consultants Ltd (ఎడ్యూకేషన్ కన్సల్టెన్సీ) నందు పనిచేయుటకు అనుభవం గల ఎంప్లాయిస్ కావలెను. ✆ 91774 59995

■Wanted B.Com / M.Com / CA IPCC Dropouts to be work as Audit Assistant in Vijayawada in a reputed audit firm and must have experience in Tally/Accounting. Interested persons (male only) ✆ 70135 11502 for further information or mail: kowthahr@gmail.com

■Medcare మెడికల్ అవుట్ లెట్స్‌కి B.Pharmacy, M.Pharmacy, D.Pharmacy సర్టిఫికెట్ రిజిష్ట్రేషన్ & రెన్యువల్ అయిన అభ్యర్థులు (M/F) మరియు మెడికల్ షాపులలో పనిచేసిన అనుభవం ఉన్న సిబ్బంది కావలెను. Ph: 93468 38252

పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌తో ఆర్థిక భద్రత

చీరాల సబ్ డివిజన్ ఏఎస్పీ శివరామకృష్ణ


లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న ఏఎస్పీ శివరామకృష్ణ


వేటపాలెం: ప్రజలకు 160 సంవత్సరాలుగా సేవలందిస్తున్న పోస్టాఫీస్‌లో జీవిత బీమా పథకంతో వినియోగదారులకు ఆర్థిక భద్రత కల్పిస్తుందని చీరాల సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్(ఏఎస్పీ) ఐ.శివరామ కృష్ణ పేర్కొన్నారు. స్థానిక పోస్టాఫీస్‌లో పోస్టల్ ఇన్సూరెన్స్ ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారుడికి రూ.11.68 లక్షల విలువ గల చెక్కును ఏఎస్పీ శనివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన పోకూరి రవి పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్‌లో రూ.2.79 లక్షలు కట్టాడని చెప్పారు. అయితే పోకూరి రవి డెంగీ వ్యాధితో ఇటీవల మరణించాడని పేర్కొన్నారు. రవి మరణంతో అతని భార్య పోకూరి శిరీషకు బీమా ద్వారా చెక్కు అందించామని తెలిపారు. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వ సంస్థ ద్వారా తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ పొందవచ్చని చెప్పారు. ఈ నెల 24వ తేదీ నుంచి గ్రామీణ తపాలా బీమా దినోత్సవం పురస్కరించుకొని పోస్టాఫీస్‌లో ఇన్సూరెన్స్ ఉపయోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో వేటపాలెం పోస్టుమాస్టర్ ఎల్.శ్రీనివాసరావు, పి.గోపికృష్ణ, ఎస్.గంగాధరరావు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ మానక్‌కు ప్రాజెక్టుల ఎంపిక

జే.పంగులూరు: రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మానక్‌కు మండల పరిధిలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రాజెక్ట్ ఎంపికయింది. పాఠశాల విద్యార్థి వలేరు సతీష్ చేసిన మస్కిటో కిల్లర్ వితవుట్ కెమికల్ అనే ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపిక అయిందని పాఠశాల హెచ్ఎం అనిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సతీష్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థికి గైడ్ టీచర్‌గా సీహెచ్ లక్ష్మీనారాయణ పనిచేశారు. వారిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. పాఠశాల విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్‌లు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం ఇది రెండో సారి. గతంలో ఇదే పాఠశాలకు చెందిన గైడ్ టీచర్‌గా సోమశేఖర్, గుంజి లికేష్ అనే విద్యార్థికి 2020-21లో తయారు చేసిన ప్రాజెక్ట్ కూడా రాష్ట్ర స్థాయికి ఎంపిక అయింది. ఈఎండీపీ కార్యక్రమంలో బి.శివాని, ఎం.సాద్విక తయారు చేసిన ప్రాజెక్ట్‌లు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

పందిళ్లపల్లి జెడ్పీ స్కూలు ప్రాజెక్టు..

వేటపాలెం: మండల పరిధిలోని పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులు రూపకల్పన చేసిన బహుళార్థక ప్రయోజనాలు చేకూర్చే మల్టీ పర్పస్ ఓవెన్ సైన్స్ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయికి ఎంపికైందని హెచ్ఎం బీ వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. ఇటీవల ఆన్‌లైన్‌లో ఈ పోటీలు నిర్వహించగా ఉమ్మడి ప్రకాశం జిల్లా తరఫున ఈ ప్రాజెక్ట్‌ను ఎంపిక చేసినట్లు చెప్పారు. ప్రాజెక్ట్ రూపకల్పన చేసిన తొమ్మిదో తరగతి విద్యార్థి దేవరకొండ విజయ కుమార్, గైడ్ ఉపాధ్యాయని బి.నిర్మలా దేవిని ఉపాధ్యాయులు ఎం.శేఖర్‌రావు, ఎస్ విష్ణువర్ధన్‌రావు, వి.నళినికుమారి అభినందించారు.


వేటపాలెం: రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్‌తో విద్యార్థి, టీచర్ (ఇన్‌సెట్) వలేరు సతీష్

తప్పిన పెను ప్రమాదం


రైల్వే ట్రాక్ వద్ద బోల్తా పడిన లారీ

చీరాల: రైల్వే ట్రాక్ మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా లారీ తిరగబడటంతో పెను ప్రమాదం తప్పింది. ఈఘటన శనివారం చీరాల ఫైర్ ఆఫీసు రైల్వే గేటు వద్ద చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు.. ఫైర్ ఆఫీసు గేటు వద్ద నిర్మాణంలో ఉన్న మూడో రైల్వే ట్రాక్ మరమ్మతులు చేస్తుండగా సిమెంట్, కంకర మెటీరియల్‌తో వచ్చిన లారీ ఒక్కసారిగా ట్రాక్ గుంతలోపడి తిరగబడింది. ఆ సమయంలో కొందరు కార్మికులు పనులు చేస్తున్నారు. లారీ బోల్తా పడటంతో కార్మికులు అప్రమత్తమై పక్కకు తొలగడంతో పెను ప్రమాదం తప్పింది. బోల్తా పడిన లారీని క్రేన్ సాయంతో పక్కకు తొలగించారు. దీంతో ప్రమాదం తప్పినట్లైంది.

పోలీసుల అదుపులో గంజాయి ముఠా

కారును వెంబడించి పట్టుకున్న మార్టూరు పోలీసులు

మార్టూరు: విజయవాడ వైపు నుంచి ఒంగోలు వైపు భారీగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు సభ్యుల ఓ ముఠాను మార్టూరు పోలీసులు వెంబడించి అదుపులోనికి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఓ ముఠా వాహనంలో మార్టూరు వైపు వస్తున్న సమాచారం అందుకున్న ఎస్ఐ కమలాకర్ జాతీయ రహదారిపై నిఘా వేశారు. ఈ క్రమంలో బల్లికురవ నుంచి మార్టూరు వైపు వచ్చే రోడ్డులో గంజాయి తరలించే వాహనం వస్తుందని తెలుసుకున్న ఎస్ఐ కమలాకర్ ఓ ప్రవేట్ వాహనంలో అదే మార్గంలో వాహనానికి ఎదురు వెళ్లారు. మార్టూరు శివారులో అనుమానిత వాహనాన్ని గుర్తించిన ఎస్ఐ వెంటనే స్టేషన్‌కు ఫోన్ చేసి ఏఎస్ఐ సైదాను ఇతర సిబ్బందిని అప్రమత్తం చేసి ముందు కారులోనివారికి అనుమానం రాకుండా తన కారు రివర్స్ చేసుకొని ఆ వాహనాన్ని వెంబడించారు. స్థానిక పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ సమీపంలోని కూడలిలో అదే మార్గంలో అప్పటికే కాపుకాసి ఉన్న ఏఎస్ఐ సైదా కారుకు అడ్డుగా నిలబడి వాహనాన్ని ఆపారు. అప్పటికే అక్కడికి చేరుకున్న ఎస్ఐ నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. నిందితులు ఎక్కడ నుంచి వస్తున్నారు. గంజాయి ఉన్న వాహనం ఎక్కడికి వెళుతున్నది అన్న వివరాలను ఆరా తీస్తున్నారు.

ఆరేళ్లుగా అనారోగ్యం.. జీజీహెచ్‌లో పరిష్కారం

- అరుదైన శస్త్రచికిత్స చేసిన గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులకు ప్రశంసల వెల్లువ


వైద్యులను అభినందిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రభావతి, చికిత్స చేయించుకున్న సుబ్బారావు (ఇన్‌సెట్) తొలగించిన స్టంట్

గుంటూరు మెడికల్: ఆరేళ్ల నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్న రోగికి గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శస్త్ర చికిత్స చేసి బాధ నుంచి విముక్తి కల్పించారు. శనివారం జీజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విభాగాధిపతి డాక్టర్ అనుమల కవిత వివరాలు వెల్లడించారు. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం యేల్చూరు గ్రామానికి చెందిన మందా సుబ్బారావుకు ఆరేళ్ల నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈనెల 14న సుబ్బారావు చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్‌కు వచ్చాడు. పసరు తిత్తి నాళంలో స్టంట్ ఇరుక్కుపోవడంతో కడుపు నొప్పి వస్తున్నట్లు వైద్యులు గుర్తించారు. రోగికి ఆరేళ్ల క్రితం ప్రైవేటు ఆస్పత్రిలో పసరుతిత్తి నాళంలో రాయి చేరడంతో చికిత్సలో భాగంగా స్టంట్ వేశారు. మూడు నెలల తరువాత స్టంట్‌ను తీయించుకోవాల్సిన సుబ్బారావు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశాడు. తద్వారా స్టంట్ లోపల ఉండిపోయి కడునొప్పి, కామెర్ల వ్యాధి రావడానికి కారణమైనట్లు గుర్తించారు. పలు ఆసుపత్రుల్లో చికిత్స కోసం వెళ్లినప్పటికీ రూ. లక్షల్లో ఖర్చు అవుతోందని, ప్రాణాపాయం ఉందని తెలియజేయడంతో తమ వద్దకు వచ్చినట్లు డాక్టర్ కవిత చెప్పారు. ఓపీ విభాగంలో పరీక్షలు చేసి తక్షణమే అతడికి ఈనెల 15న ఎనస్థీషియా ఇచ్చి ఎండోస్కోపి ద్వారా పసరు తిత్తి నాళంలో ఇరుక్కుపోయిన స్టంట్‌ను విజయవంతంగా బయటకు తీశామన్నారు. పూర్తి ఆరోగ్యంగా ఉండటంతో శనివారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేస్తున్నట్లు వెల్లడించారు. ఆధునిక చికిత్సతో రోగి సమస్యను వచ్చిన 24 గంటల్లోనే గుర్తించి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేసి ఆరేళ్ల బాధనుంచి విముక్తి కల్పించిన గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ నాగూర్‌బాషా, పీజీ వైద్యుడు డాక్టర్ అనిల్, మత్తు వైద్యులు డాక్టర్ పోలయ్య, డాక్టర్ ప్రవీణ్, సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ బత్తుల వెంకటసతీష్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆశ వర్కర్ మృతి

అద్దంకి: నాలుగు చక్రాల ఆటో బైకును ఢీకొట్టడంతో ఆశ వర్కర్ మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన గుంటూరు జిల్లా ఉప్పలపాడు, లక్ష్మీపురం గ్రామాల మధ్య శనివారం జరిగింది. అందిన వివరాల మేరకు.. సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన ఆశ వర్కర్ గుంటూరు లక్ష్మి, మరో మహిళ గుంటూరు వైపు మోటార్ బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో నాలుగు చక్రాల ఆటో బైకును ఢీ కొట్టడంతో లక్ష్మి మృతి చెందింది. మరో మహిళకు తీవ్రగాయాలు కాగా ఆమెను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

నూలుమిల్లులో మహిళ అనుమానాస్పద మృతి

యడ్లపాడు: వలస కార్మికురాలు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు.. యడ్లపాడు మండలం తిమ్మాపురంలోని కృష్ణగంగా నూలుమిల్లులో ఒడిశాకు చెందిన చాందిని భిషోయ్, కుమార్ భిషోయ్ దంపతులు కార్మికులుగా చేరారు. మిల్లులోని క్వార్టర్స్‌లో ఉంటున్నారు. భర్త జీతం డబ్బులతో మద్యం తాగుతూ క్వార్టర్స్‌లోని తమ బంధువుల రూంలో ఉండగా రోజు మాదిరిగానే శుక్రవారం సాయంత్రం చాందిని డ్యూటీకి వెళ్లింది. వెళ్లిన కొద్ది సేపటి తర్వాత డ్యూటీ వద్ద కడుపులో నొప్పిగా ఉందంటూ చెప్పి చాందిని క్వార్టర్‌కు వచ్చింది. మరుసటి రోజు రూంలో తలుపులు మూసి ఉందని గమనిస్తే చాందిని(20) రేకుల కప్పుకు ఉన్న పైపుకు చీరతో ఉరివేసుకుని ఉంది. దీంతో కంపెనీ యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. నరసరావుపేట డీఎస్పీ విజయభాస్కరరావు, రూరల్ సీఐ అచ్చయ్య, యడ్లపాడు ఎస్ఐ పైడి రాంబాబు శనివారం ఘటనా స్థలానికి వెళ్లి అనుమానాస్పద కేసుగా నమోదు చేశారు.

బహిరంగ వేలము ప్రకటన

విస్తరణ శిక్షణా కేంద్రము, బాపట్ల నందు 2022-23 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి జీడిమామిడి, మామిడి మరియు సపోటా చెట్ల యొక్క ఫలసాయము పొందుటకు తేది: 20-03-2023 ఉదయము గం.11:30 ని॥లకు విస్తరణ శిక్షణా కేంద్రము బాపట్ల, కార్యాలయము నందు ప్రిన్సిపాల్ గారిచే లేదా వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము జరుపబడును. ఇతర వివరములకు ఈ కార్యాలయపు పనివేళల యందు సంప్రదించగలరు.

సం/- కె. శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్, విస్తరణ శిక్షణా కేంద్రము, బాపట్ల